క్లుప్తంగా

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య


మృతి చెందిన సురేంద్ర

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ, వడ్డిపల్లికి చెందిన ఆవులకుంట సురేంద్ర (21) శుక్రవారం మనస్థాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నవీన్ బాబు తెలిపారు. ఒంటరి జీవితం అనుభవించలేక గత కొన్నిరోజులుగా మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని హంద్రీనీవా ఉద్యోగికి తీవ్రగాయాలు


గాయపడిన రాజశేఖర్

మదనపల్లె : కారు ఢీకొని హంద్రీనీవా ఉద్యోగి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం కురబలకోట మండలంలో చోటు చేసుకుంది. బి.కొత్తకోట మండలం పెద్దపల్లెకు చెందిన కృష్ణప్ప కుమారుడు కే.రాజశేఖర్ ఎలక్ట్రిషియన్, లిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం విధులు ముగించుకుని అంగళ్లు నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో బయలుదేరాడు. మార్గమధ్యంలోని చెన్నామర్రిమిట్ట వద్ద ఎదురుగా వస్తున్న కారు మరో కారును ఓవర్‌టేక్ చేస్తూ రాజశేఖర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో రాజశేఖర్ కాలువిరిగి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే బాధితుడ్ని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్సల అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు.



శనగలు ఇచ్చేదెప్పుడు..

పంట సాగు చేసేదెప్పుడు..?



నా పేరు వెంకటరమణారెడ్డి. మాది రాజుపాలెం మండలం గాదెగూడూరు గ్రామం. నేను ఈ ఏడాది 20 ఎకరాల్లో శనగ పంట వేసుకునేందుకు ఎకరాలకు రూ. 4 వేలు పెట్టి 20 ఎకరాలకు 80 వేలు పెట్టుబడితో ఎరువులను విత్తుకున్నాను. విత్తనాలన కోసమని నాలుగు రోజుల క్రితం రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. అధికారులేమో విత్తనాల కోసం వెళితే రేపు మాపు అంటున్నారు. ఆలస్యమైతే పదును ఆరిపోతుంది. ఏం చేయాలో అర్థం కాలేదు.



నా పేరు గంగిరెడ్డి. మాది ఎర్రగుంట్ల మండలం మాలెపాడు గ్రామం. మూడు ఎకరాల్లో శనగ పంటను సాగుచేసుకునేందుకు రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకుని 4 బ్యాగులకు రూ. 5640 డబ్బులు చెల్లించి రసీదు తీసుకున్నా. కానీ ఇంత వరకు విత్తనాలు ఇవ్వలేదు. పొలంలో పదును ఆరిపోతుంది. అధికారులేమో విత్తనాలు ఇవ్వలేదు. బయట తెచ్చుకుందామంటే ప్రభుత్వ ఇచ్చే విత్తనాలను ఏమి చేసుకోవాలి.

ఇలాంటి వేదన ఈ ఇద్దరు రైతులదే కాదు జిల్లావ్యాప్తంగా వేలమంది రైతులది. అధికారులేమో డబ్బులు చెల్లిస్తేనే విత్తనాలను చెప్పి డబ్బులు చెల్లించుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రైతులేమో అప్పోసప్పో తెచ్చి ఆశపడి విత్తనాల కోసం డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకుని డబ్బులు కట్టించుకుని విత్తనాలను సరఫరా చేయడంలో అటు ప్రభుత్వం, ఇటు అధికారులు చేతులెత్తేశారు. విత్తనాల సరఫరాలో ఆలస్యం అవుతుండటంతో పదును ఆరిపోతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. విత్తనాలు వచ్చిన తరువాత విత్తుకుందామంటే మళ్లీ వర్షం కురుస్తుందే లేదో నన్న ఆందోళన కూడా రైతులను వేధిస్తోంది. ఇటు విత్తనాలు రాక అటు పదును ఆరిపోతుందేమోనన్న ఆందోళన మధ్య అన్నదాత నలిగిపోతున్నాడు.

- సకాలంలో విత్తనాలు సరఫరా చేయడంలో చేతులెత్తేసిన ప్రభుత్వం
- పదును ఆరిపోతుందని ఆందోళనలో అన్నదాతలు
- 72234 క్వింటాళ్లకుగాను ఇప్పటికే 3323.4 క్వింటాళ్లు మాత్రమే రాక
- రిజిస్ట్రేషన్స్‌తో సరి విత్తనాలు ఎప్పుడే మరి
- డబ్బులు కడితేనే విత్తనాలంటున్న అధికారులు
- రేపు మాపు అంటూ కాలం వెళ్లదీసున్న వ్యవసాయ అధికారులు

కడప అగ్రికల్చర్ : ఖరీఫ్‌సీజన్‌లో సాగు చేసిన ఆరుతడి పంటలు వర్షాభావ పరిస్థితులతో దెబ్బతిని రైతులు నష్టాపోయారు. ముందస్తు రబీకి సంబంధించి శనగపంటను సాగు చేసుకుందామనుకుంటేనేమో రైతులకు విత్తనాలు అందక ఆందోళన చెందుతున్నారు. ఒక పక్క రైతులు విత్తనాల కోసం వారి గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో ముమ్మరంగా రిజిస్ట్రేషన్‌ను చేసుకుంటున్నారు. గత నెల చివరిలో జిల్లాలో మంచి వర్షాలు కురిశాయి. దీంతో పాటు ప్రస్తుతం కూడా జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. విత్తనం సిద్ధంగా ఉంటే ఈ పదునుకే చాలా మంది రైతులు శనగ విత్తనాన్ని విత్తుకునే వాళ్లు. కానీ ప్రభుత్వం మాత్రం రైతులకు సకాలంలో విత్తనాలను అందించడంలో చేతులెత్తేసింది. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

రబీ సీజన్‌లో..

జిల్లాలో ప్రస్తుత రబీసీజన్‌లో శనగ విస్తారంగా సాగు కానుంది. ఈ ఏడాది సాగుకు ముందు వర్షాలు కూడా అనుకూలంగా మారటంతో శనగసాగుపై అన్నదాతలు కోటి ఆశలు పెట్టుకుని సాగుకు సన్నద్ధమతున్నారు. ఏటా జిల్లాలో అత్యధికంగా కమలాపురం, జమ్మలమడుగు, పొద్దుటూరు, పులివెందుల నియోజకవర్గాల పరిధిలో అత్యధిక విస్తీర్ణంలో శనగపంట సాగవుతోంది. ఇప్పటికే ఆయా మండలాల్లో చాలా మంది రైతులు శనగ పంటసాగుకు ముందు ఎరువులను విత్తుకుని సాగుకు సిద్ధంగా ఉన్నారు. జిల్లాలో ఆయా నిజయోకవర్గాల పరిధిలో ఈ ఏడాది 2,05,652 ఎకరాల్లో శనగ పంట సాధారణ సాగు కావాల్సి ఉంది. ఈ శనగసాగును అధికారులు దృష్టిలో ఉంచుకుని జిల్లాకు 72234 వేల క్వింటాళ్ల శనగ విత్తనాలను కేటాయించారు. ఇప్పటికి జిల్లాకు కేవలం 3323 క్వింటాళ్ల విత్తనాలు మాత్రమే వచ్చాయి.




శనగ విత్తనసాగు కోసం ఎరువులను విత్తుకుంటున్న రైతులు (ఇన్‌సెట్) విత్తనాల కోసం రైతు నుంచి డబ్బులు కట్టించుకున్న రసీదు

బహిరంగ మార్కెట్‌లో..

జిల్లాలో చాలా మంది రైతులు బహిరంగ మార్కెట్‌లో విత్తనాలను కొనుగోలు చేసుకునేందుకు సిద్ధమతున్నారు. కాకపోతే ఇప్పటికే చాలా మంది తమ పరిధిలోని రైతు సేవాకేంద్రాలలో విత్తనాల కోసం డబ్బులు చెల్లించారు. పోనీ ఆ విత్తనాల కోసం ఎదురు చూడకుండా బయట కొనుగోలు చేసుకుందామంటే రైతు సేవా కేంద్రాలలో చెల్లించిన డబ్బులు వెనక్కు వస్తాయో రావోనన్న ఆందోళన. దీంతో పాటు ప్రభుత్వం సబ్సిడీతో సరఫరా చేసే విత్తనాలకు బహిరంగ మార్కెట్‌లో దొరికే విత్తనాలకు రేటు కూడా పెద్ద తేడా లేదు. కొంతమంది రైతులు బయటనే కొనుగోలు చేసుకుంటున్నారు. ఏపీ సీడ్స్ నుంచి విత్తనాలు వచ్చేందుకు కొంత ఆలస్యమతుందని రైతులకు తెలియడంతో వ్యాపారులు బహిరంగ మార్కెట్ ధరలు పెంచి కిలో రూ.76 నుంచి 78 రుపాయల వరకు వసూలు చేస్తున్నట్లు పలువరు రైతులు తెలిపారు. ప్రభుత్వం మాత్రం కిలో రూ. 70.50 అందజేస్తుంది.

గతేదాది ఈ పాటికే విత్తనం పంపిణీ..

గతేడాది అక్టోబర్ 1వ తేదీ నుంచి శనగ విత్తనం పంపిణీ చేశారు. కానీ ఈ ఏడాది అక్టోబర్ 10వ తేదీ ఒక్క కమలాపురం మండలంలో మాత్రం అరకొరగా పంపిణీ చేశారు. తరువాత 11వ తేదీ సింహాద్రిపురం మండలంలో కొన్ని గ్రామాల్లో మాత్రమే పంపిణీ చేశారు. మిగతా జిల్లాలో ఎక్కడా పంపిణీ చేయలేదు. ఇప్పటికే రైతు సేవా కేంద్రాలలో విత్తనాల కోసం రిజిస్ట్రేషన్‌ను చేసుకుంటున్నారే తప్ప విత్తనాలను మాత్రం అందించలేదు. ఈ విషయై ఏపీ సీడ్స్ మేనేజర్ జగదీష్‌ను వివరణ కోరగా రైతులు ఇప్పటి వరకు 8800 క్వింటాళ్లకు డబ్బులు చెల్లించారు. అందుకు సంబంధించి ఇప్పటికి 3323.4 క్వింటాళ్ల విత్తలను సరఫరా చేశాం. మిగతా డబ్బులకు సంబంధించిన విత్తనాలను మరో రెండు రోజుల్లో సరపరా చేస్తామని తెలిపారు.

తేదీల వారిగా జిల్లాకు వచ్చిన విత్తనాల వివరాలు ఇలా...

మండలం	ఆర్ఎస్‌కే	వచ్చిన విత్తనాలు క్వింటాళ్ల
4వ తేదీ వచ్చిన విత్తనాలు...		
కమలాపురం	చిన్నచెప్పలి	200
10వ తేదీ		
కమలాపురం	చిన్నచెప్పలి	200
కమలాపురం	కోగటం	200
కమలాపురం	కోగటం	200
కమలాపురం	ఎర్రగుడిపాడు	200
కొండాపురం	పొట్టిపాడు	187.2
కొండాపురం	లావనూరు	400
వేముల	గోళ్లగూడూరు	150
11వ తేదీ		
సింహాద్రిపురం	అంకాలమ్మగూడురు	145
సింహాద్రిపురం	పైడిపాలెం	265.2
సింహాద్రిపురం	సుంకేసుల	150
సింహాద్రిపురం	హిమకుంట్ల	164.8
సింహాద్రిపురం	పైడిపాలెం	220
సింహాద్రిపురం	సుంకేసుల	170
సింహాద్రిపురం	సుంకేసుల	141.2
సింహాద్రిపురం	సింహాద్రిపురం -1	130
సింహాద్రిపురం	సింహాద్రిపురం-2	200

ఇప్పుడిస్తేనే ఉపయోగం...



రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ శనగలు ఇప్పుడు ఇస్తేనే ఉపయోగం. ప్రస్తుతం భూమిలో పదును ఉంది. విత్తనాల విషయమై వ్యవసాయ అధికారులకు ఫోనేచేస్తే ఎప్పుడు ఇస్తారో ఇంకా తెలియదంటున్నారు. ప్రభుత్వం స్పందించి సకాలంలో రైతులకు విత్తనాలను అందించాలి.

– సి సుబ్బారెడ్డి, చదిపిరాళ్ల గ్రామం. కమలాపురం

విత్తనాలు ఇవ్వకుంటే ఆందోళన చేస్తాం..



ప్రభుత్వం సబ్సిడీతో అందించే విత్తనాలను రైతులకు సకాలంలో అందించకుంటే ఆందోళనలు చేస్తాం. పదును ఆరిపోయాక రైతులకు విత్తనాలను అందిస్తే ఎం లాభం. రైతుల వద్ద నుంచి రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతోపాటు డబ్బులు కూడా కట్టించుకున్నారు. రైతులకు విత్తనాలు అందించడంలో అలసత్వం వహించరాదన్నారు.

– దస్తగిరిరెడ్డి, ఏపీ రైతు సంఘ జిల్లా కార్యదర్శి

కుమ్ములాటలు మానుకుని అభివృద్ధికి పాటుపడదాం

వీరబల్లి : కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు, సర్పంచ్‌లు వర్గబేధాలు పక్కనబెట్టి అభివృద్ధికి పాటుపడదామని సర్పంచ్‌లు ఆంజనేయులు, ఎస్.నాగార్జునాచారిలు పేర్కొన్నారు. శుక్రవారం వారు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒకే పార్టీలో ఉంటూ అదే పార్టీ కి చెందిన సర్పంచ్‌లపై బురదజల్లడం అన్యాయమన్నారు. కాగా ఇటీవల నిధుల దుర్వినియోగంపై సర్పంచ్‌లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాజంపేట డీఎల్‌డీఓ నరసింహమూర్తి మండలానికి వచ్చి నిధుల దుర్వినియోగంపై విచారించి, నివేదికను

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి


మృతి చెందిన రెడ్డిఖాన్

వాల్మీకిపురం : రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున వాల్మీకిపురం పట్టణంలో చోటు చేసుకొంది. వివరాలిలా.. కొత్తఇందిరమ్మ కాలనీకి చెందిన రెడ్డి ఖాన్ (72) తోపుడు బండిపై పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి రెడ్డి ఖాన్ వ్యాపారం ముగించుకొని ఇంటికి తోపుడు బండితో వెళ్తుండగా ఇందిరమ్మ కాలనీ సమీపంలో ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రెడ్డిఖాన్ తీవ్రంగా గాయపడగా హుటాహుటిన స్థానికులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మదనపల్లికి రెఫర్ చేయగా.. తిరిగి తిరుపతికి రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున రెడ్డిఖాన్ మృతి చెందాడు. ఈ మేరకు ఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు తగవు


రాయచోటిలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం, మైనార్టీలు

రాయచోటి అర్బన్ : మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ముస్లిం, మైనార్టీలు డిమాండ్ చేశారు. మహమ్మద్ ప్రవక్తపై ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఒక వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మైనార్టీలు జమాయత్ – ఉలేమా – ఏ హింద్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఠాణా వద్ద నుంచి తహశీల్దార్ కార్యాలయం వద్దకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి శాంతిని, సన్మార్గాన్ని బోధించే మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసి ముస్లింల మనోభావాలు దెబ్బతీయడం తగదంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లిం, మైనార్టీలు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని మహిళ మృతి


మృతిచెందిన లక్ష్మమ్మ

మదనపల్లె : ఆటో ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి పుంగనూరు మండలంలో జరిగింది. ఈడిగపల్లెకు చెందిన జనార్ధన్ భార్య లక్ష్మమ్మ(55) భర్త చనిపోవడంతో కూలిపనులు చేసుకుంటూ జీవిస్తోంది. అలాగే కుమారుడు చనిపోవడంతో కోడలు వరలక్ష్మితో కలిసి ఉంటోంది. శుక్రవారం రాత్రి రోడ్డుపై ఉన్న మెడికల్ షాపులో మాత్రలు తీసుకునేందుకు వచ్చి రోడ్డు దాటుతుండగా పుంగనూరు నుంచి మదనపల్లెకు వస్తున్న ఆటో వేగంగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో లక్ష్మమ్మ తలకు తీవ్రగాయం కాగా చేయి విరిగింది. అపస్మారక స్థితిలో ఉన్న బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. పుంగనూరు పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

పారిశుధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ

చిట్వేలి : దసరా సందర్భంగా చిట్వేలి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి నూతన దుస్తులను వితరణగా అందించారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి దుస్తులను అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శివ, వెంకటేష్, నరసింహ, మస్తానయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

ఓబులవారిపల్లె : మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి క్రీడలు అవసరమని టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంగంపేట పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో యూత్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదవ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ఆయన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో సాయివికాస్‌రెడ్డి, విశాల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కె.చలపతి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

చోరీ కేసులో అంతరాష్ట్ర నేరస్థుడు అరెస్ట్


నేరస్థుడు పుల్లానాయుడు

మదనపల్లె : చోరీ కేసులో అంతరాష్ట్ర నేరస్థుడిని అరెస్ట్ చేసినట్లు తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు. సెప్టెంబర్ 26వ తేదీ రాత్రి మదనపల్లె మండలం కొత్తవారిపల్లె పంచాయతీ పూలవాండ్లపల్లెలో ఎస్.రెడ్డిమోహన్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడి 8 గ్రాముల బంగారు, రూ.17వేల నగదు చోరీ చేశాడు. ఈ కేసులో బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి శుక్రవారం మదనపల్లె మండలం తట్టివారిపల్లె సర్కిల్‌లో నిందితుడైన జే.పుల్లానాయుడు(33)ను అరెస్ట్‌చేసినట్లు తెలిపారు. నిందితుడి నుంచి 30 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతపురం రూరల్ మండలం మన్నీలా గ్రామానికి చెందిన లక్ష్మమ్మ కుమారుడు జే.పుల్లానాయుడు ప్రస్తుతం తిరుపతి తీర్థకట్టవీధిలో నివాసం ఉంటున్నాడన్నారు. చోరీలతో పాటు పలు నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. మదనపల్లె వన్‌టౌన్ పరిధిలో వడ్డిపల్లె అమ్మవారి ఆలయంలో చోరీతో పాటు తాలూకా పరిధిలో చైన్‌స్నాచింగ్ కేసులో నిందితుడుగా ఉన్నారన్నారు. నిందితుడు కర్నూలు, ఆత్మకూరు, బళ్లారి, పొద్దుటూరు, మార్కాపురం, డోన్‌తో పాటు తెలంగాణలోని పలుచోట్ల నేరాలకు పాల్పడగా, 17 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పేర్కొన్నారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

పేదలకు భూములు పంపిణీ చేయాలి

ఒంటిమిట్ట : మండల పరిధిలోని పెన్నపేరూరు, జోకులపల్లి ప్రభుత్వ రెవెన్యూ భూములను స్థానిక పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్, ఒంటిమిట్ట మండల కార్యదర్శి నరసయ్యలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి పేదలు భూ పంపిణీకి నోచుకోలేదన్నారు. 12 సంవత్సరాలలో రెవెన్యూ అధికారులతో లాలూచీపడి అనర్హులు పెద్దఎత్తున భూములు పొందారని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. అలానే సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం ఒంటిమిట్ట రూరల్ శాఖ కార్యదర్శి ప్రసాద్, సభ్యులు నరసింహ, రామచంద్రుడు, సాంబయ్య, సిద్దవటం మండల కన్వీనర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక సదస్సుల నిర్వహణతో దేవాలయాల అభివృద్ధి


పసుపులేటి శంకర్

ఒంటిమిట్ట : సనాతన ధర్మం భారతీయ సంస్కృతి అని, దేవాలయాల పరిరక్షణకు దేవాదాయశాఖ కొత్త కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని కర్నూలు దేవదాయశాఖ ఉప కమిషనర్‌కు ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ సూచించారు. శుక్రవారం కర్నూలు దేవాదాయశాఖ ఉప కమిషనర్‌కు లెటర్ ప్యాడ్ ద్వారా ఆయన విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధార్మిక సదస్సుల ద్వారా భక్తుల మనోభావాలు గుర్తించడం, దేవాలయాల అభివృద్ధికి సలహాలు సూచనలు తీసుకోవడం, అర్చకులు, సిబ్బంది మధ్య సమన్వయ భావం, దాతలను గుర్తించడం వంటి విషయాలు అవగతం అవుతాయన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

గాలివీడు : చెరువును కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ నేత మావులూరి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎగువ గొట్టివీడు గ్రామం మావిళ్లపల్లె వద్ద ఆక్రమణకు గురైన సర్వే నంబర్ 252లో ఉన్న నాన్ చెరువును ఆయన పరిశీలించారు. మాట్లాడుతూ దాదాపు నాలుగు ఎకరాల చెరువు కబ్జాకు గురైందన్నారు. దీనివల్ల రైతులు, పాడి రైతులు ఇబ్బంది పడతారన్నారు. తక్షణమే కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

వైభవంగా గుండప్రవేశ మహోత్సవం


గుండప్రవేశ మహోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు


గుండప్రవేశం చేస్తున్న భక్తులు


వాసవీమాత ప్రతిమను ఊరేగిస్తున్న భక్తులు

రాజంపేట టౌన్ : దసరా ఉత్సవాల్లో భాగంగా మహర్నవమిని పురస్కరించుకొని శుక్రవారం అమ్మవారిశాల ముఖద్వారం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గ్రంథే నాగసత్యనారాయణగుప్త ఆధ్వర్యంలో గుండప్రవేశ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీదేవి ప్రతిమను భక్తులు పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం పురోహితులు అమ్మవారి ప్రతిమకు విశేష పూజలు చేసి గుండప్రవేశం చేయించారు. గుండప్రవేశం చేసే సమయంలో భక్తులు జైమాత, జైజై మాత అంటూ పెద్దఎత్తున వాసవీనామస్మరణ చేశారు. గుండప్రవేశ మహోత్సవాన్ని తిలకించేందుకు పట్టణం నుంచే కాక వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారులు జన సంతోహంతో కనిపించాయి. డీఎస్పీ సుధాకర్ నేతృత్వంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులుకలగకుండా ఉండేందుకు దాదాపు రెండు గంటల పాటు ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలను నిలిపివేసి, ఇతర మార్గాల ద్వారా రాకపోకలు సాగించేందుకు వీలుగా పోలీసులు చర్యలు చేపట్టారు. గుండప్రవేశ మహోత్సవం ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

తపాలా శాఖ సిబ్బంది ర్యాలీ

సిద్దవటం : మండల కేంద్రంలో పోస్టల్ శాఖ వారు శుక్రవారం తపాలా వారోత్సవాల్లో భాగంగా ర్యాలీని నిర్వహించామని సిద్దవటం సబ్ పోస్టు మాస్టర్ పి.రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీడీపీ ప్రోగ్రాం ద్వారా ప్రజలకు పోస్టాఫీస్ పథకాల గురించి అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో పోస్టు మ్యాన్ గోపాల్‌రాజు, బీపీఎంలు, ఏబీపీఎంలు సిబ్బంది, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

రెమ్యూనరేషన్ చెల్లించాలి

రాయచోటి అర్బన్ : 2023–24 సంవత్సరాలలో నిర్వహించిన టెన్త్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం చేసిన వారికి వెంటనే రెమ్యునరేషన్‌ను చెల్లించేలా కృషిచేయాలని ఏపీ జేఏసీ జనరల్ సెక్రటరీ కె.ఎ.ప్రసాద్‌కు ఉమ్మడి కడప జిల్లా యూటీఎఫ్ నేతలు విన్నవించారు. శుక్రవారం కడపకు విచ్చేసిన ఆయనను యూటీఎఫ్ నేతలు కలుసుకుని మాట్లాడారు. జీఓ నెం. 51 ప్రకారం ఉద్యోగ బకాయిలు చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 44మంది ఉపాధ్యాయుల గ్రీవెన్స్‌లను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఘనంగా బాలికా దినోత్సవం

గాలివీడు : మండలంలోని తూముకుంట గ్రామంలో ఆతెన సోలార్ వారి సహకారంతో ప్రేరణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ స్వర్ణలత మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా బాలికలు వ్యక్తిగత సంరక్షణ, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చివరగా వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన బాలికలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ మమత, స్థానిక బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం




మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

పెనగలూరు : ఎగువ సిద్దవరంలో టి.శ్రీనివాసులుకు చెందిన గడ్డివాము దగ్ధమైంది. శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు పాగతాగడంతో గడ్డివాముకు నిప్పు అంటుకున్నట్లు స్థానికులు తెలిపారు. రాజంపేట నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపుజేసింది.

లోకరక్షకీ.. పాహిమాం



రాజంపేట టౌన్: మహాలక్ష్మీ అలంకారంలో వాసవాంబ



కోడూరులో మహిషాసుర మర్దినీ అలంకారం..



రాయచోటి టౌన్: దర్శన మిస్తున్న చౌడేశ్వరీ దేవి



సుండుపల్లెలో మీనాక్షిదేవి అలంకారం



లక్కిరెడ్డిపల్లిలో రాజ రాజేశ్వరీ అలంకారం



గాలివీడు: మహిషాసుర మర్దిని అలంకారం



చిన్నమండెం: గాయత్రీ దేవిగా వాసవీ మాత



రామాపురం: గాయత్రీ దేవిగా దుర్గామాతాజీ



సిద్దవటం: అలంకరణలో విజయదుర్గా దేవి



వీరబల్లి: ధనలక్ష్మీ దేవి అలంకారంలో అమ్మవారు



చిట్వేలిలో దర్శనమిస్తున్న భద్రకాళి అమ్మవారు



ఒంటిమిట్ట: ప్రత్యేక అలంకారంలో వాసవీమాత



గాయత్రీదేవిగా గంగా భవానీ



సంబేపల్లెలో నల్లగంగమ్మ



పుల్లంపేటలో..



పెనగలూరులో..



నందలూరు: పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి



నందలూరు: గుండ ప్రవేశంలో మహిళలు

సుప్రీం బెంచ్‌ను విశాఖలో ఏర్పాటు చేయాలి

చిట్వేలి : విశాఖపట్నంలో సుప్రీంకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా రైతుసంఘం నాయకులు మలిశెట్టి జతిన్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వెంకట్రాజుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖపట్నం రైల్వేజోన్ ఏర్పాటు కాబోతుందని, అలాగే దక్షిణ భారత దేశంలోని ప్రధాన నగరాలకు బుల్లెట్ ట్రైన్ అనుసందించాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. అలాగే తూర్పు ప్రాంతమైన ఒరిస్సా, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు విశాఖపట్నం అందుబాటులో ఉండే నగరం అన్నారు. విశాఖపట్నంలో ఉన్న భవనాలలో సుప్రీంకోర్టు బెంచ్‌కు ఉపయోగించుకోవచ్చన్నారు. దీని ద్వారా ప్రజలకు చాలా ఉపయోగమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి సుప్రీంకోర్టు బెంచ్‌ను విశాఖలో ఏర్పాటు చేయాలని జతిన్ కోరారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

సిద్దవటం : రైతులు ప్రతి రోజు పొలాలను గమనిస్తూ సస్యరక్షణ చర్యలు సకాలంలో చేపట్టాలని బద్వేల్ ఏడీఏ నాగరాజు తెలిపారు. మండలంలోని టక్కోలి రైతు సేవా కేంద్రం పరిధిలో భాగ్యలక్ష్మి అనే మహిళా రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన చీనీ, నిమ్మ చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీనీ, నిమ్మ చెట్లకు సిట్రస్ బటర్‌ఫ్లై పురుగు ఆశించిందన్నారు. నివారణకు క్లోరంట్రని లిప్రోల్ మందును లీటరు నీటికి 0.3 మిల్లీ లీటర్ల చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రాథమిక తనిఖీ చేశామన్నారు. కార్యక్రమంలో వంశీ శివఫణీంద్ర, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III[rd] ADDITIONAL DISTRICT JUDGE :: RAJAMPET

OS No 4/2023

1) Daggupati Prem Sai
2) Daggupati Akil Chaitanya ... Plaintiffs

Vs

D1. Daggupati Ramakrishna
S/o Ravindra Prasad,
Krishna Nagar, Rajampet Town & Mandal, Annamayya (Dist). ... Respondents

పైన తెల్పిన వాదులు మీ మీద మరియు కస్తూరి వెంకటేశ్వర్లు మీద పై కోర్టు నందు దావా దాఖల ఆస్తిపైన టైటిల్ Declare చేయమని మరియు ఇతర పరిహారముల కొరకు దావా దాఖలు చేసివున్నారు. ఇందు విషయమై మీ కెలాంటి అక్షేపణలు వున్న యెడల తేది : 25–10–2024న ఉదయం 10:30గం॥లకు పై కోర్టు నందు హాజరై ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని తెలుపుకొనగలరు. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

" By Order Of the Court "
R.C. Suresh Babu, Advocate, Rly.Kodur

IN THE COURT OF THE III[rd] ADDITIONAL DISTRICT JUDGE :: RAJAMPET

IA No 273/2023 IN OS No.4/2023

1) Daggupati Prem Sai
2) Daggupati Akil Chaitanya ... Petitioner

Vs

R1. Daggupati Ramakrishna
S/o Ravindra Prasad,
Krishna Nagar, Rajampet Town & Mandal, Annamayya (Dist). ... Respondents

పై పిటీషనర్ మీ మీద మరియు కస్తూరి వెంకటేశ్వర్లు మీద పై కోర్టు నందు పైన తెల్పిన పిటీషను Temparary Injunction కొరకు దాఖలు చేసి వున్నారు. ఇందు విషయమై మీ కెలాంటి అక్షేపణలు వున్న యెడల తేది : 25–10–2024న ఉదయం 10:30గం॥లకు పై కోర్టు నందు హాజరై ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని తెలుపుకొనగలరు. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

" By Order Of the Court "
R.C. Suresh Babu, Advocate, Rly.Kodur

IN THE COURT OF THE III[rd] ADDITIONAL DISTRICT JUDGE :: RAJAMPET

IA 274/2023 IN OS No.4/2023

1) Daggupati Prem Sai
2) Daggupati Akil Chaitanya ... Petitioner

Vs

R1. Daggupati Ramakrishna
S/o Ravindra Prasad,
Krishna Nagar, Rajampet Town & Mandal, Annamayya (Dist). ... Respondents

పై పిటీషనర్ మీ మీద మరియు కస్తూరి వెంకటేశ్వర్లు మీద పై కోర్టు నందు పైన తెల్పిన పిటీషను OS No. 216/2011 Decree ని Stay చేయమని దాఖలు చేసి వున్నారు. ఇందు విషయమై మీ కెలాంటి అక్షేపణలు వున్న యెడల తేది : 25–10–2024న ఉదయం 10:30గం॥లకు పై కోర్టు నందు హాజరై ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని తెలుపుకొనగలరు. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

" By Order Of the Court "
R.C. Suresh Babu, Advocate, Rly.Kodur

కమనీయం.. శ్రీవారి కల్యాణం



ప్రత్యేక అలంకరణలో కల్యాణ ఉత్సవమూర్తులు

రాజంపేట టౌన్ : మండలంలోని చుండువారిపల్లెలో వెలసి ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణ వేడుకను వైభవంగా జరిపారు. ఈనెల 9వ తేదీ నుంచి జరుగుతున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆకాశాన్ని తాకిన పూల ధరలు

- దసరా పండుగకు ప్రజలతో కిక్కిరిసిన మార్కెట్లు
- పూల ధరలు చూసి షాక్ అవుతున్న ప్రజలు

రాయచోటి/రైల్వేకోడూరు అర్బన్/రాజంపేట టౌన్ : వరుస పండుగలతో పూల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అందరికీ అందుబాటులో ఉండే బంతి పూలు సైతం కిలో రూ.100కు చేరింది. రెండు రోజుల కిందట వరకు రూ.40, రూ.50 పలికిన బంతి పూలధరలు ఒక్కరోజులోనే రూ.100కు పెరిగింది. ఇక చామంతి పూల ధరలు రూ.350 పైబడే పలుకుతుండగా పూలలో రారాజుగా పిలవబడే కనకాంబరాల పూలు కిలో రూ.1100 ఉండటం కొనుగోలుదారులకు ఇబ్బందిగా మారింది.



రైల్వేకోడూరు అర్బన్: కోడూరులో పూలను కొనుగోలు చేస్తున్న మహిళలు

సాధారణంగా దసరా సందర్భంగా పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పూల వినియోగం అధికంగా ఉంటుంది. అయితే ఇది హోల్‌సేల్ ధరలు మాత్రమే. రిటైల్‌కు వచ్చే సరికి కిలో చామంతి ధర మరింత రెట్టింపుగా ఉన్నాయి. విజయదశమి పండుగను వేడుకగా చేసుకుందామని పూల కోసం వెళ్లేవారికి పూల ధరలు షాక్ ఇస్తున్నాయి.



రాయచోటి: విక్రయానికి సిద్ధంగా ఉన్న పూలహారాలు



రాజంపేట టౌన్: కొనుగోలుదారులతో కిక్కిరిసిన పూల దుకాణాలు

ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌కు జ్ఞాపిక అందజేత

రామాపురం : అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ రాణి జ్ఞాపికను శుక్రవారం అందుకున్నారు. బేటి పడావో బేటి బచావో కార్యక్రమంలో భాగంగా మండలంలోని నల్లగుట్టపల్లె, సరస్వతిపల్లె దళితవాడ, కుమ్మరపల్లె గ్రామాలలో మూడు బాల్య వివాహాలను ఆపడంలో కీలక భాగస్వామ్యం కావడంతో ఈ జ్ఞాపికను అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారిని పలువురు సిబ్బంది అభినందించారు.

సేవాతత్పరుడు రాము యాదవ్

రాజంపేట : పట్టణంలో సేవాతత్పరునిగా పిండిబోయిన రామ్మోహన్(రామయాదవ్)కు మంచి పేరుంది. చిన్నప్పటి నుంచి వ్యవసాయాన్ని నమ్ముకొని ఆరుగాలం కష్టపడేతత్వాన్ని అలవర్చుకున్నారు. పట్టణంలో మంచిపేరుండటంతో మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైయ్యారు. తోటివారికి సాయపడాలన్న మనసత్వం రాముయాదవ్ సొంతం. పేదలకు అన్నదానం, వస్త్రదానం చేస్తూ అందరి మన్ననలు చూరగొన్నారు. యాదవ సంఘం తరపున సేవా కార్యక్రమాలు జరిపిస్తూ తన కంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాజంపేట వాసులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు రైతులు, కర్షకులు, ఉద్యోగస్తులు అందరిపై ఉండాలని ఆయన కోరారు.



నారపురెడ్డిపల్లెలో దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు రాముయాదవ్

దసరా శుభాకాంక్షలు



గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్ : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణతో ఆది పరాశక్తిగా నిలిచిన దుర్గమ్మ ప్రజలకు సదా స్ఫూర్తినిస్తుందన్నారు. పురాణాల ప్రకారం లోక మాత, ఆది పరాశక్తి, మహిషాసురుని అంతమొందించింది విజయ దశమి రోజన్నారు. ఈ విజయానికి స్ఫూర్తిగా నవరాత్రులు అమ్మవారికి పూజలు నిర్వహించడం అనవాయితీ అన్నారు. ఈ విజయ దశమి ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.